


## పునరుత్థానము

**యేసయ్య పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

*పునః అంటే మరల అని. ఉత్థానము అంటే పైకిలేవటం అని. ఇది మాములుగా పైకిలేస్తే వాడబడే పదం కాదు. కానీ, చనిపోయిన వారు తిరిగి బ్రతికితే వాడబడే పదము.*

1. క్రీస్తు పునరుత్థానము: **John(యోహాను సువార్త) 11:25 అందుకు యేసుపునరుత్థానమును జీవమును నేనే;** నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; అని చెప్పారు.
2. పునరుత్థానములో మనుష్యులకు పెండ్లిండ్లు ఉండవు: **Matthew(మత్తయి సువార్త) 22:30**
 **పునరుత్థానమందు ఎవరును పెండ్లిచేసికొనరు, పెండ్లి కియ్యబడరు; వారు పరలోకమందున్న దూతలవలె**(అనేక ప్రాచీనప్రతులలో-దేవుని దూతలవలె, అని పాఠాంతరము) ఉందురు.

 **శాస్త్రులు, పరిసయ్యులు యేసు క్రీస్తును మాటలలో చిక్కుపరచెందుకు అనేక ప్రశ్నలు అడిగేవారు. ఒక స్త్రీకి అయిదు మంది భర్తలుండి చనిపోయిన తర్వాత పునరుత్థానములో ఎవరు ఆమెకు భర్తగా ఉంటారు అని అడిగిన ప్రశ్నకు క్రీస్తు ఇచ్చిన సమాధానం.**
3. బీదలను జ్ఞాపకం చేసుకోవటం ద్వారా పునరుత్థానము: **Luke(లూకా సువార్త) 14:14,13** అయితే నీవు విందు చేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటివాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము.నీకు ప్రత్యుపకారము చేయుటకు వారి కేమియు లేదు గనుక నీవు ధన్యుడవగుదువు **నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను.**
4. మేలు చేస్తే జీవ పునరుత్థానము: **John(యోహాను సువార్త) 5:29 మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును** బయటికి వచ్చెదరు.

 **ఒకసారి మాత్రమే కాదు. జీవితకాలమంత చేయాలి. చేయదగిన మేలు చేయకపోతే అది పాపము అని వ్రాయబడి ఉంది. "అ.కా. 10:38** అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు **అపవాదిచేత పీడింపబడిన వారందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను." లో యేసుక్రీస్తు అందరికి మేలు చేసారు. మేలు చేయటం లో మనం అలసిపోకూడదు.**
5. *పునరుత్థానము ప్రకటిస్తే ఇబ్బందులు ఎదురవుతాయి:* **Acts(అపొస్తలుల కార్యములు) 4:2** వారు(**అపొస్తులు**) ప్రజలకు బోధించుటయు, **యేసునుబట్టి మృతులలో నుండి పునరుత్థానము కలుగునని ప్రకటించుటయు చూచి కలవరపడి వారి మీదికి వచ్చి వారిని బలాత్కారముగా పట్టుకొని, సాయంకాలమైనందున మరునాటివరకు వారిని కావలిలో ఉంచిరి.**




**Acts(అపొస్తలుల కార్యములు) 4: 18** అప్పుడు **వారిని పిలిపించి మీరు యేసు నామమునుబట్టి యెంత మాత్రమును మాటలాడ కూడదు, బోధింపను కూడదని వారికాజ్ఞాపించిరి.**

**Acts(అపొస్తలుల కార్యములు) 4: 21** ప్రజలందరు జరిగిన దానిని గూర్చి దేవుని మహిమ పరచుచుండిరి గనుక సభవారు ప్రజలకు భయపడి, వీరిని శిక్షించు విధమేమియు కనుగొన లేక **వీరిని గట్టిగా బెదరించి విడుదలచేసిరి.**

**Acts(అపొస్తలుల కార్యములు) 5:40** వారతని మాటకు సమ్మతించి, **అపొస్తలులను పిలిపించి కొట్టించియేసు నామ మునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదల చేసిరి.**

6. **పునరుత్థానము గూర్చి సాక్ష్యము ఇవ్వాలి:** **Acts(అపొస్తలుల కార్యములు) 4:33** ఇదియు గాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన **యేసు(కొన్ని ప్రాచీన ప్రతులలో-క్రీస్తు అని కూర్చబడియున్నది) పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి.** దైవకృప అందరియందు అధికముగా ఉండెను.

7. **నీతిమంతులకు అనీతిమంతులకు అందరికి పునరుత్థానము:** **Acts(అపొస్తలుల కార్యములు) 24:15 నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని వీరు నిరీక్షించుచున్నట్టు నేనుకూడ దేవునియందు నిరీక్షణయుంచి,** వారు మతభేదమని పేరుపెట్టు ఈ మార్గముచొప్పున నా పితరుల దేవునిని సేవించుచున్నానని తమరియెదుట ఒప్పుకొనుచున్నాను.

8. **పరిశుద్ధమైన ఆత్మను బట్టే దేవుని కుమారులుగా ఋజువు చేసుకోవాలి:** **Romans(రోమీయులకు) 1:5 యేసుక్రీస్తు,** శరీరమును బట్టి దావీదు సంతానముగాను, **మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను** ప్రభావముతో **నిరూపింపబడెను.**

## దేవుని కుమారులు ఎవరు?

1. **యోహాను 1:12** తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా **తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**
2. **మత్తయి 5:9 సమాధానపరచువారు ధన్యులు ; వారు దేవుని కుమారులనబడుదురు.**
3. **మత్తయి 5:44** నేను మీతో చెప్పునదేమనగా, **మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి.** మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.
4. **ఫిలిపి2:14,15** మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య **నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు,** సణుగులును సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి.
5. **రోమా8:14 దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు.**




9. మృతుల పునరుత్థానము లేదంటే క్రీస్తుకూడా లేపబడియుండ లేదు:

**1 Corinthians(మొదటి కొరింథీయులకు) 15:12,13** క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా **మీలో కొందరుమృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు? మృతుల పునరుత్థానము లేనియెడల, క్రీస్తుకూడ లేపబడియుండలేదు.**

**ప్రపంచంలో ఒకేఒక తెరువబడిన సమాధి ఉంది.అది ప్రభువైన క్రీస్తు.**

10. పునరుత్థానము, పునరుత్థాన బలము ఎరుగవలేనంటే లోకంలో సమస్తం పెంటగా ఎంచుకోవాలి:

**Philippians(ఫిలిప్పీయులకు) 3:10,11 ఏ విధముచేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలెనని,** ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడనై **ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును,** సమస్తమును నష్టపరచుకొని **వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.**

11. శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరు వారు యాతన పెట్టడడుతారు: **Hebrews(హెబ్రీయులకు) 11:35 స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానమువలన మరల పొందిరి.** కొందరైతే **మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతనపెట్టబడిరి.**

**Ex:- లాజరు:- లూకా16:19-22** ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్ట లును సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతి దినము బహుగా సుఖపడుచుండువాడు. లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొన గోరెను; అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను

**జీవితకాలమంతా ఆకలితో అలమటించి, వళ్ళంతా కురుపులలో బాధననుభావించాడు. ఏ రోజు దేవుని దూషించిన లేక ప్రశ్నించిన ఆనవాళ్ళు లేవు. భయము, భక్తిలోనే ఆ యాతనను అనుభవించాడు.**

12. మొదటి పునరుత్థానములో పాలుగల వారు ధన్యులు, పరిశుద్ధులు:

**Revelation(ప్రకటన గ్రంథము)20:4-6** అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులైయుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయ ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము. **ఈ మొదటి పునరుత్థాన ములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు.** ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.